# దాసరిని భారీ మెజార్టీతో గెలిపించాలి



పెద్దపల్లి: పెద్దపల్లి 26వ వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

పెద్దపల్లి, నవంబర్23: పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ జిల్లా కేంద్రంలో పార్టీ నాయకులు గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని 25, 26, 35వ వార్డుల్లో ఇంటింటా తిరుగుతూ, మ్యానిఫెస్టో కరపత్రాలను అందించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. 35వ వార్డులో కౌన్సిలర్ రమాదేవి ఇంటింటి వెళ్లి మహిళలకు బొట్టుపెట్టి ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు కుక్క కనకరాజు, రామంచ పురుషోత్తం, కుక్క సతీశ్, పేర్క భానేశ్, కుక్క రాజమల్లు, కుక్క జ్యోతి, కుక్కు రాజేశ్వరి, ప్రశాంత్, కుక్క సునీత, మానస, కొమురమ్మ,కుక్క విక్రమ్, శివ విజ్ఞాన్, కుక్క ప్రణయ్, కుక్క అభినవ్, సుమంత్, మహంకాలి సిద్ధూ, సయ్యద్ సోహెల్, దేవనంది సాగర్, సూరజ్, రాజేశం, రోషిణి, కల్యాణి, లలిత, రమేష్, సాయిరాజ్, భాగ్య, రోహిత్, లక్ష్మి, పాల్గొన్నారు.

**అభివృద్ధిని చూసి ఓటేయండి**

కాల్వశ్రీరాంపూర్, నవంబర్23 : సీఎం కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని చూసి కారుగుర్తుకు ఓటెయ్యాలని బీఆర్ఎస్ నాయకుడు నల్ల మనోహర్‌రెడ్డి పిలుపునిచ్చారు.మండలంలోని వెన్నంపల్లిలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న దాసరి మనోహర్‌రెడ్డి ని భారీ మెజార్టీతోఎమ్మెల్యేగా గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలతో పాటు, మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న సీఎం కేసీఆర్ కు అండగా ఉండి, దాసరి మనోహర్‌రెడ్డి గెలుపుకోసం ప్రతి ఒక్కరు సైనికుడిలా పని చేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కాసం శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ జెట్టి దేవేందర్, మాజీ సర్పంచ్ కారుకూరి సత్యనారాయణ, నాయ కులు కరబూజ శ్రీనివాస్, తమ్మిశెట్టి నాగభూషణం, తొట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

**పనితీరుకు పట్టం కట్టాలి**

జూలపల్లి, నవంబర్ 23 : పదేండ్లు సుపరిపాలన అందించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మూడోసారి పట్టం కట్టాలని 'కేసీఆర్ సేవా దళం' వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు, ఆర్టీఐ కమిషనర్ మహ్మద్ అమీర్ పిలుపునిచ్చారు. పెద్దపల్లి ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ కేసీఆర్ సేవా దళం ఆధ్వర్యంలో జూలపల్లి మండల కేంద్రంలోని మందోట ప్రాంతంలో గురువారం ఎన్నికల ప్రచారం చేశారు. ఓటర్లకు మ్యానిఫెస్టో కరపత్రాలు అందజేసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. పదేండ్ల ప్రభుత్వం పనితీరు, అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి కార్యకర్త విశ్రమించకుండా కష్టపడి మూడోసారి దాసరిని విజయం సాధించడానికి కృషి చేయాలని సూచించారు. ప్రత్యేక తెలంగాణ కోసం సీఎం కేసీఆర్ ఉద్యమించి రాష్ట్రాన్ని సాధించిన యోధుడని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా వినూత్న రీతిలో దాదాపు 4 వందల సంక్షేమ పథకాలు రూపొందించి అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ దేశంలో తెలంగాణను అన్ని రంగాల్లో ఉన్నతంగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. నెర్రలు బారిన నేలలను సస్యశ్యామలం చేయడానికి ఎవరూ అడగకున్నా భారీ ప్రాజెక్టులు నిర్మించారని వివరించారు. తాగు నీటి కొరత తలెత్తకుండా మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి సరఫరా చేసి దాహం తీర్చుతున్నారని తెలిపారు. రైతుల బతుకుల్లో వెలుగులు నింపడానికి రైతు బంధు ప్రవేశపెట్టి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేశారని అన్నారు. ఇక్కడ జిల్లా అధ్యక్షుడు దండె వెంకటేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి శాతళ్ల కాంతయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు బింగి రాజు, బీఆర్ఎస్ ధర్మపురి నియోజక వర్గ అధికార ప్రతినిధి గాండ్ల చంద్రమౌళి, నాయకులు లాల్ మహ్మద్, పల్లె ప్రసాద్, అంకూస్, మేర శ్రీనివాస్, అమరగాని శ్రీనివాస్‌గౌడ్, మడ్డి శ్రవణ్, పొలవేని సతీశ్, సంకెండ్ల లక్ష్మణ్, నిట్టు కొమురయ్య, గన్ను మహేందర్‌రెడ్డి, ఆవుల ఐలయ్య, మల్లెత్తుల నర్సయ్య, మల్లెత్తుల కనకయ్య పాల్గొన్నారు.



పెద్దపల్లి: 35వ వార్డులో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ దేవనంది రమాదేవి, నాయకులు



కాల్వశ్రీరాంపూర్: వెన్నంపల్లి లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు నల్ల మనోహర్‌రెడ్డి



జూలపల్లి : మండల కేంద్రంలో ప్రచారం చేస్తున్న మహ్మద్ అమీర్



పుస్తకాన్ని విడుదల చేస్తున్న విద్యావేత్త ఏసుదాసు

## సహజ వనరులను కాపాడుకోవాలి

- ఆర్థిక అసమానతలు లేకుండా చూడాలి
- ప్రముఖ విద్యావేత్త ఏసుదాసు

పెద్దపల్లి టౌన్, నవంబర్ 23: ఉత్తర తెలంగాణలో సహజ వనరులను కాపాడు కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ఆర్థిక అసమానతలు లేని సమాజ నిర్మాణానికి కృషిచేయాలని ప్రముఖ విద్యావేత్త ఏసుదాసు అన్నారు. కవి, రచయిత ఏకు తిరుపతి రచించిన రౌద్రం పుస్తకాన్ని జిల్లా కేంద్రంలో పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏసుదాసు మాట్లాడారు. ఉత్తర తెలంగాణలోని సహజ వనరులను కాపాడాలని కోరారు. నిరుద్యోగం, నిరక్షరాస్యత, పేదరికం ,ఆర్థిక అసమానతలు లేని సమాజ నిర్మాణానికి కృషిచేయాలని సూచించారు. ఖనిజ సంపదను రక్షించుకోవాల్సిన బాధ్యత సామాజిక రంగల్లో పనిచేసే కార్యకర్తలు తీసుకోవాలన్నారు. సామాజిక సమతుల్యత సాధించేందుకు కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. రౌద్రం పుస్తకాన్ని అన్ని వర్గాల ప్రజలు చదవాలని సూచించారు. తెలంగాణలోని యాస, భాషలను రౌద్రం ఆవిష్కరిస్తుందని తెలిపారు. ఉత్తర తెలంగాణ అభివృద్ధికి రౌద్రం పుస్తకం ఏంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఇక్కడ ప్రొఫెసర్ నతానియల్, హెచ్ఎం జింక మల్లేశం, ఉద్యమకారులు పడాల శ్రీనివాస్ గౌడ్, రాజయ్య, మార్వాడి సుదర్శన్, కర్రె రవీందర్, కుల సంఘాల ఐక్య వేదిక నాయకులు ఎక్కిరాల రాజు, హరిబాబు, న్యాయవాది బొంకూరి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లోకి



గర్రెపల్లిలో బీఆర్ఎస్‌లో చేరుతున్న వారికి కండువాలను కప్పి ఆహ్వానిస్తున్న నాయకులు

సుల్తానాబాద్‌రూరల్,నవంబర్23: బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు గులాబీ గూటికి చేరుతున్నారని ఆర్‌బీఎస్ జిల్లా అధ్యక్షుడు పాల రామారావు, ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పురం ప్రేమ్‌చందర్‌రావు అన్నారు. మండలంలోని ఐతరాజ్‌పల్లికి చెందిన వివిధ పార్టీల నాయకులు, వార్డు సభ్యుడు రాజిరెడ్డి, యూత్ సభ్యులు తిరుపతిరెడ్డి రమేశ్, అమరేందర్, నవీన్, మనోజ్, అవినాశ్, సాయికిషోర్, సాయి కుమార్, రాజ్‌కుమార్, శివరెడ్డి, శ్రీకాంత్, సురేశ్, సన్ని, చిన్న, రామకృష్ణ, అరవింద్, వంశీ, వెంకటేశ్, శ్రీను, సందీప్‌తో పాటు పలువురు గురువారం బీఆర్ఎస్ మండల కన్వీనర్ ధీకొండ భూమేశ్‌కుమార్, గ్రామశాఖ అధ్యక్షుడు దాస రి మధుసూదన్‌రెడ్డి, యూత్ గ్రామశాఖ అధ్యక్షుడు మొలుగూరి మహేశ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఆర్‌బీఎస్ జిల్లా అధ్యక్షుడు పాల రామారావు, ఎంపీపీ బాలాజీ రావు, పురం ప్రేమ్ చందర్ రావు బీఆర్ఎస్ కండు వాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అందరూ కష్టపడి బీఆర్ఎస్ కోసం పని చేయాలని, ఇంటింటికీ వెళ్లి సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. కారు గుర్తుకు ఓటు వేయించి దాసరి మనోహర్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఎర్రం విజయ-రమణరెడ్డి, నాయకులు గుర్రాల మల్లేశం, చంద్, రాజమల్లు, న్యాతరి మహేందర్, కల్వల లావణ్య-తిరుపతి, సంపత్, సత్యనారాయణరెడ్డి, రమణరెడ్డి, శ్రీను, భాగ్య మ్మ ఉన్నారు. మండలంలోని గర్రెపల్లి లో వివిధ పార్టీలకు చెందిన దాదాపు 50 మంది వరకు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి బీఆర్ఎస్ నాయకులు కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమలో బీఆర్ఎస్ నాయకులు గుర్రాల మల్లేశం, పడాల అజయ్‌గౌడ్, వీరగోని రమేశ్‌గౌడ్, రాజ్‌కుమార్, శ్రీనివాస్,ఆంజనేయులు, జెట్టి సంపత్, ఆర్‌బీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వేణుగోపాల్‌రావు, నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.



ఐతరాజ్‌పల్లిలో పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు బాలాజీరావు


**ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, BODASU SADAIAH, S/o RAYAMALLU, Age: 34 yrs, Occ: Business, H.No. 7-67/1A, GANSYAMDASNAGAR, ESALATHAKALLAPALLE, PEDDAPALLI, కన్నాల గ్రామము, శివారు కోడ్ నెం. 2008011 పరిధిలోని సర్వే నెంబరు. 538/1, విస్తీర్ణము: 242.00 చదరపు గజములు సరియగు 202.33 చదరపు మీటర్లు గలిగిన ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు: లో కల ఈ హద్దులు.

తూర్పు : బోదాసు రాజయ్య గారి ఖాళీ స్థలము

పడమర : ముత్యాల తిరుపతి గారి ఖాళీ స్థలము

ఉత్తరం : ప్రభుత్వ భూమి

దక్షిణం : రోడ్డు

కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నాక్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (4) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు: Sd/- **పిన్నింటి అశోక్,** అడ్వకేట్,

ఇ.నెం.3-7-852/1. వావిలాలపల్లి, కరీంనగర్

సెల్: 9849331558